క్లుప్తంగా

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

ఉలవపాడు: ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువు తేదీని పొడిగించినట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిలానీబాషా తెలిపారు. ప్రథమ సంవత్సరం, ద్వితీయసంవత్సం విద్యార్థులు ఈ నెల 11 లోగా ఫీజు చెల్లించవచ్చని తెలియచేశారు. రూ.1000 అపరాధ రుసుంతో ఈ నెల 29 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు, ఫెయిల్ అయిన విద్యార్థులు, చదువు మానేసిన వారంతా ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరుకావాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి

ఉలవపాడు: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంఈఓ రమణయ్య, సర్పంచ్ సుధారాణి అన్నారు. రామాయపట్నం, వీరేపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బాలికల విద్య కోసం ఎన్నో పాఠశాలలు నెలకొల్పడం, వాటిని ఎక్కువనిధులు అందచేస్తుందన్నారు. మహిళా సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధను గుర్తించి అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పీఎంవై కార్డులను అందచేశారు. ఎంఈఓ రమణయ్య, వ్యవసాయాధికారి తిరుమలజ్యోతి, ఏపీఎం నవీన్, సర్పంచ్ వెంకటసుధారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతురాజు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలలో ఉచిత శిక్షణ

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పీఎంకేవీవై 4.0 పథకం ద్వారా మూడు నెలల అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) ఉచిత శిక్షణ కోర్సు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జేహెచ్ హర్షవర్ధన్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత పది, ఆపై అర్హత ఉన్న నిరుద్యోగులకు స్వల్ప కాలిక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఎస్ఎస్సీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌ఫోర్ట్ సైజ్ ఫొటోతో కళాశాలలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 8185955585, 9182491072, 9177460894 నంబర్లను సంప్రదించాలన్నారు.

యునాని వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి



వైద్యసేవలు అందిస్తున్న విమలాప్రియదర్శిని

గుడ్లూరు: యునాని ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యునాని వైద్యాధికారి విమలాప్రియదర్శిని అన్నారు. మండలంలోని గుండ్లపాలెంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కొల్లూరు సత్యన్నారాయణ

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని షిరిడీ సాయి మందిర్‌లో ఆలయ నిర్వాహకుడు కొల్లూరు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకుడు మాట్లాడుతూ.. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున యాచకులు, నిరుపేదలు 60 మందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. దాతలు సనమర్లపూడి వెంకటేశ్వర్లు, సౌభాగ్యం దంపతులను అభినందించారు.

గంధ మహోత్సవం ప్రారంభం



గంధ మహోత్సవంలో దర్గావద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు, నాయకులు

పామూరు: పట్టణంలోని సీఎస్‌పురంరోడ్డులో ఉన్న హజరత్ మహబూబ్ సుబాని దర్గా 47వ గంధ మహోత్సవం గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. ఈసందర్భంగా దర్గాలో పలువురు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుని ముజావర్ల దీవెనలు పొందగా, గంధ మహోత్సవంలో హిందూ, ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో సుందరంగా తీర్చదిద్దారు. భక్తులకు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సెట్రింగ్‌చాంద్‌బాషా, దాతల సాయంతో అన్నదానం ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆడుదాం ఆంధ్రాలో సత్తా చాటాలి



విద్యార్థులతో కలిసి ఆడుతున్న వరికూటి



మర్రిపూడిలో క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

- విద్యార్థులకు వరికూటి అశోక్‌బాబు సూచన

టంగుటూరు: ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో యువతీ యువకులు పాల్గొని తమ సత్తా చాటాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని తూర్పునాయుడుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో వరికూటి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్రీడా చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో 15 ఏళ్లు పైబడిన వారంతా పోటీల్లో భాగస్వామ్యులయ్యేలా ఓపెన్ మీట్‌ను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు తమ పేర్లను సచివాలయాలు లేదా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మర్రిపూడి: గ్రామ స్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చేతుల మీదుగా మండలంలోని 13 సచివాలయాల పంచాయతీ కార్యదర్శులకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో 15 ఏళ్లు నిండిన వారంతా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ ఎస్‌కే ఖాశింపీరా, సర్పంచ్ కె.భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ సుఖూరు, జూనియర్ అసిస్టెంట్ రాఫా, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నక్కా శ్రీనివాసులు, నరసింహారావు, రావులపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ బెల్లం నిర్మల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా కిట్లను సచివాలయ కార్యదర్శులకు గురువారం పంపిణీ చేశారు. ఈ నెల 15 నుంచి ప్రారంభవుతున్న క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, ఆడియన్స్ పేర్లను నమోదు చేయాలని కార్యదర్శులు, వలంటీర్లకు సూచించారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రామకృష్ణ, ఈఓపీఆర్డీ ఎం.అంజలీదేవి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



జరుగుమల్లిలో క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల

మిరప తోటల్లో నీటిని బయటకు పంపాలి



ఎడ్లూరపాడులో మిరప తోటలను పరిశీలిస్తున్న ప్రత్యూష



మల్లవరప్పాడులో రైతులతో మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

- ఉద్యాన శాఖాధికారి ప్రత్యూష

జరుగుమల్లి: మిరప తోటల్లో నిలిచిన వర్షం నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలని ఉద్యానవన శాఖాధికారి డి.ప్రత్యూష సూచించారు. మండల పరిధిలోని ఎడ్లూరపాడులో మిరప తోటలను ఆమె గురువారం పరిశీలించారు. మిరప తోటల్లో 19;10;19; యూరియా వేయాలని, అంతర సేద్యం చేసి నేల ఆరేలా చూసుకోవాలన్నారు. ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు, బూజు తెగులు నివారణ చర్యలను వివరించారు. ఆమె వెంట వీఏఏ వెంగమాంబ ఉన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

టంగుటూరు: పొగాకు సాగు చేసిన రైతులు ఈ క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక వేలం కేంద్రం పరిధిలోని మల్లవరప్పాడు గ్రామంలో పొగాకు పంట నియత్రణ, ఆవశ్యకత, పొగాకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట మునిగిన పొగాకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పొగాకు నాటిన 15 రోజుల్లోగా ఫారం-2ను, క్యూరింగ్ తర్వాత వచ్చిన పొగాకు పరిమాణం గురించి ఫారం-3ని బోర్డు కార్యాలయంలో అందజేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్జీఓ సిద్దరాజు, పొగాకు బోర్డు సిబ్బంది, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సరోజనమ్మకు వరికూటి ఘన నివాళి

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం వైఎస్సార్ సీపీ నాయకుడు బెజవాడ సురేష్ మాతృమూర్తి సరోజనమ్మ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అలాగే కాకుటూరివారిపాలెం ఎంపీటీసీ తొట్టెంపూడి నవనీతమ్మ దశదిన కర్మకు, టంగుటూరు బుచ్చిరాజుపాలెం దుగ్గిరాల కిరణ్ దశదిన కర్మకు వరికూటి హాజరై ఘనంగా నివాళులర్పించారు. కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి, సూదనగుంట వెంకటస్వామి, బొడ్డు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



జమ్ములపాలెంలో సరోజనమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న వరికూటి

కులగణన సర్వేకు సహకరించాలి

గుడ్లూరు: కులగణన సర్వేకు ప్రజాప్రతినిధులు, ప్రజలు, కుల సంఘాల నాయకులు సహకరించాలని కులగణన మండల ప్రత్యేకాధికారి డ్వామా ఏపీడీ సంజీవరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కులగణన సర్వేపై సలహాలు, సూచనల కోసం ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో కులగణన సర్వేను సమగ్రంగా, సులభతరంగా పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కులాల వారీగా వారి ఆర్థిక స్థితిగతులను, సామాజిక రాజకీయ పరిస్థితులను తెలుసుకొని వారికి సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అందించడానికి కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ పులిరమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, ఎంపీడీఓ రాజశేఖరరావు, ఎంఈఓ శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, పీఆర్, గృహ నిర్మాణశాఖ ఏఈలు ఇమ్మానియేల్, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ నీలాంబరి, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సంజీవరావు

పంట నష్టం పరిశీలన



ఆత్మకూరులో మిర్చి పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారి

ఉలవపాడు: తుఫాన్ ప్రభావంతో మండల పరిధిలో దెబ్బతిన్న ఉద్యానపంటలను అధికారులు పరిశీలించారు. ఉద్యాన శాఖాధికారి జ్యోతి సిబ్బందితో కలిసి పంటలను పరిశీలించారు. ప్రధానంగా మిర్చి, తమలపాకులు, మామిడి స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. తమలపాకుల పంట 14 ఎకరాల్లో, మిర్చి 25 ఎకరాల్లో, మామిడి 10 ఎకరాల్లో స్వల్పంగా నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు.

అనివేటి మండప నిర్మాణానికి విరాళం

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా రెండవ దశలో చేపడుతున్న అనివేటి మండప నిర్మాణానికి పట్టణానికి చెందిన బోరుబొట్ల భానుమతి తన భర్త కృష్ణసాయి జ్ఞాపకార్థం రూ.25వేల విరాళాన్ని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.



విరాళం అందజేస్తున్న దాతలు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



వగ్గంపల్లెలో పథకాల లబ్ధి ప్రదర్శన బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు, అధికారులు

పామూరు: అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్ రెడ్డి అన్నారు. మండలంలోని వగ్గంపల్లె సచివాలయపరిధిలో గురువారం సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డిల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయంలో పథకాల లబ్ధి వివరాల ప్రదర్శన బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కో ఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎలికా అచ్చయ్య, బాలిబోయిన పిచ్చయ్యయాదవ్, అంబటి నాగిరెడ్డి, పుట్లూరి రవీంద్ర, కుమ్మిత రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ



పాడయిన లైన్లను బాగుచేస్తున్న విద్యుత్‌సిబ్బంది



చేవూరు వద్ద జాతీయ రహదారిపై విద్యుత్ పనులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

గుడ్లూరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు మండలంలోని తెట్టు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్, ఏలూరుపాడు, చేవూరు, రావూరు, సాలిపేట వద్ద ఉన్న గ్రామాల పరిధిలో 15కు పైగా విద్యుత్ స్తంభాలపై చెట్లు పడడంతో అవి నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే తుఫాన్ ముగిసిన వెంటనే రంగంలోకి దిగిన విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. రెండు రోజుల క్రితం రావూరు, సాలిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించగా బుధవారం రాత్రి చేవూరుకు విద్యుత్ సరఫరా అందించారు. ప్రస్తుతం శాంతినగర్, ఏలూరుపాడు గ్రామాల మధ్య పనులు చేస్తున్నారు. గురువారం రాత్రికి ఏలూరుపాడు, శాంతినగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా అందిస్తామని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

ఉలవపాడు: మింఛాన్ తుఫాన్ తీరం దాటిన 24 గంటలలోపే మండల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను పునరుద్ధరించారు. తుఫాన్ ధాటికి ఉలవపాడులో మూడు చోట్ల చెట్లు విద్యుత్ తీగలపై పడిపోయాయి. తీర ప్రాంతంలో చెరువుల వద్ద స్తంభాలు పడిపోయాయి. తుఫాన్ సమయంలోనే చెట్లను తొలగించారు. మండల కేంద్రంలో లైన్‌కు ఇబ్బందులు లేకుండా చెట్లను తొలగించుకుని మండల కేంద్రానికి మంగళవారం సాయంతానికి విద్యుత్‌ను పునరుద్ధరించారు. బుధవారం సాయంత్రానికి మండల పరిధిలోని అన్ని రూరల్‌గ్రామాలకు విద్యుత్ అందించారు.

నేటి నుంచి సామాజిక తనిఖీలు

హనుమంతునిపాడు: మండలంలో జరిగిన ఉపాధి పనులపై ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు సామాజిక తనిఖీలు నిర్వహిస్తారని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. సోషల్ ఆడిట్ టీంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 15వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు రూ.7.54 కోట్లు కూలీల పనులు, మెటీరియల్ ఖర్చు కింద రూ.3.55 కోట్లు ఖర్చు చేశారని, వీటిని సామాజిక తనిఖీ బృందాలు పరిశీలిస్తాయన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ క్రిష్టారావు, టీఏలు, ఎఫ్ఏలు, సీఓలు, పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు పంపిణీ

జరుగుమల్లి: మండల పరిధిలోని పైడిపాడు, రెడ్డిపాలెం సచివాలయ పరిధిలో గురువారం వికసిత్ బారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. పైడిపాడులో ఉజ్వల యోజన కింద ఐదుగురు మహిళలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.రేష్మి, ఏపీఎం భాగ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ అంజలీదేవి, పైడిపాడు సర్పంచి నాగినేని బాస్కర చౌదరి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలి

పామూరు: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ అన్నారు. మండలంలోని నుచ్చుపొద ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం హెచ్‌ఎం సీహెచ్ నిర్మల అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం అరికట్టడంపై అవగాహన కల్పించారు. పాఠశాలలోని 72 మంది విద్యార్థులకు అబ్దుల్ రషీద్ నోట్‌బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు.

మాజీమంత్రి పులి వెంకటరెడ్డికి ఘన నివాళి

కనిగిరి రూరల్: దివంగత కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి పులి వెంకటరెడ్డి వర్ధంతిని గురువారం కనిగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పులి వెంకటరెడ్డి పార్కులో పులి వెంకటరెడ్డి మనుమరాలు మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్‌రెడ్డి దంపతులు, పులి లక్ష్మి, కౌన్సిలర్ దేవకి రాజీవ్ పులి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాకు పులి వెంకటరెడ్డి ఎన్నో సేవలు అందించారన్నారు. పులి నాగేంద్ర, రుద్ర, సంధాని, మాన్సూర్ పాల్గొన్నారు.



వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

దివ్యాంగులకు బస్‌పాస్‌ల అందజేత

ఉలవపాడు: మండల పరిధిలోని దివ్యాంగులకు గురువారం ఆర్టీసీ బస్‌పాస్‌లను డిపోమేనేజర్‌పెద్దన్నశెట్టి అందించారు. స్థానిక జనరల్‌పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 150 బస్సు పాస్‌ల కోసం కందుకూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1973-74 బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు అనుమలరామకృష్ణ, ఉమామహేశ్వరరావు, మురళి, రమేష్, సత్యనారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న డీఎం

వికలాంగురాలికి వీల్‌చైర్, ఆర్థికసాయం

పామూరు: స్థానిక అంకాళమ్మవీధికి చెందిన పశుపులేటి అనూష అనారోగ్యంతో బాధపడుతూ వికలాంగురాలిగా మంచానికే పరిమితమైంది. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సంస్థ మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ తన సొంతనిధులతో గురువారం అనూషకు వీల్‌ఛైర్‌తోపాటు ఆర్థికసాయం కింద నగదు అందజేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పోలక తిరుపతిరెడ్డి, కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, కె.రమణయ్య, దరిశి మహిధర్‌కాంత్, శ్వేతవర్ధిని పాల్గొన్నారు.



వికలాంగురాలికి వీల్‌ఛైర్, ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

పాత తహసీల్దార్ కార్యాలయం పరిశీలన

కనిగిరి రూరల్: పట్టణంలోని బ్రిటీష్ కాలం నాటి పాత తహసీల్దార్ కార్యాలయాన్ని కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ మాట్లాడుతూ కార్యాలయం పై కప్పు పూర్తిగా దెబ్బతినడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పై కప్పు ఏర్పాటు చేస్తే కార్యాలయంలో విధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. దీనిపై ఆర్డీఓ స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఎస్ఓ రమణారెడ్డి, ఆర్ఐ రమేష్, మున్సిపల్ శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



పాత తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ జాన్ ఇర్విన్

కూలిన పాత మిద్దె స్లాబు

కనిగిరి రూరల్: భారీ వర్షాలకు తడిచి నాన్పుడికి గురై ఏరువారిపల్లిలో పాత మిద్దె భవనం స్లాబు కూలింది. వివరాల్లోకి వెలితే ఏరువారిపల్లిలో జి.ఇశ్రాయేలుకు చెందిన పాత భవనం స్లాబు నిన్నటి వరకు కురిసిన మిచాంగ్ తుఫాన్ వర్షానికి తీవ్రంగా నాన్పుడికి గురై గురువారం ఒక్కసారిగా కూలింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని సర్పంచ్ దమ్ము వెంటయ్య తెలిపారు.

అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం

గుడ్లూరు: స్థానిక శివాలయం వద్ద భక్తుల సహకారంతో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి చెందిన ఇద్దరు దాతలు గురువారం రూ.50 వేల నగదును విగ్రహ కమిటీ సభ్యులకు అందచేశారు. గుడ్లూరుకు చెందిన ముప్పా హరిబాబు రూ.30 వేలు, చెంచిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన మహాచేతన్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత రూ.20 వేలను కమిటీ సభ్యులకు అందజేశారు.



అభయాంజనేయస్వామి విగ్రహానికి నగదు అందిస్తున్న దాతలు

జహంగీర్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ



జహంగీర్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తూమాటి

కందుకూరు: పట్టణంలో ప్రముఖ స్వీట్‌షాపు యజమాని, వైఎస్సార్ సీపీ నాయకుడు జహంగీర్‌బాషా కుటుంబాన్ని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు వారి నివాసంలో పరామర్శించారు. గత నెల 7వ తేదీన జహంగీర్‌బాషా ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంలో స్థానికంగా లేకపోవడంతో గురువారం జహంగీర్‌బాషా ఇంటికి వెళ్లిన తూమాటి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, ఆయన మృతి బాధాకరమన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

కందుకూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ అంగన్‌వాడీ ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడు ఎస్ఏ గౌస్, రాష్ట్ర కమిటీ నాయకులు ఏ అనురాధ, నాయకులు ఉమామహేశ్వరి, మస్తానమ్మ, కేశవకుమారి పాల్గొన్నారు.